నా పేరు:- సత్తారి నరేందర్ రెడ్డి   తండ్రి పేరు:- ధర్మా రెడ్డి   1

స్వగ్రామము:- మంచాల (మండ) మంచాల (జిల్లా) రంగారెడ్డి.

నేను ఈ ఫౌండేషన్ కు రాక ముందు నేను ఎదుర్కొన్న సమస్యలేమిటో మీకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. నేను ఏడవ తరగతి వరకూ, మా ఊరిలో ప్రైవేటు స్కూల్ లో చదివాను. అందులో నుంచి A.P.R.S Entrance రాద్దామనుకొన్నాను కాని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అది రాయించడం మానిపించాడు ఎందుకంటే అతను HIGH SCHOOL start చేద్దామనుకొన్నాడు. అందుకే అతను రాయించ-లేదు. తర్వాత మా బంధువుల సహాయంలో APRS Entrance అతి కష్టం మీద రాసాను. అదృష్టవశాత్తు వచ్చింది. అప్పటి నుంచి నాలో మార్పు start అయ్యింది. నాకు ప్రక్క ఊరు ఎలా వెళ్ళాలో ఏడవ తరగతి వరకు తెలియదు. కాని APRS entrance తర్వాత అందులో చేరిన తర్వాత, కొద్ది మార్పులు వచ్చాయి. అప్పటికే మా నాన్న గారి ఆరోగ్యము చెడిపోయింది. పదవ తరగతి పరీక్షలు దగ్గరపడ్డాయి. అంతలో మా సార్ (తెలుగు మాస్టర్ ప్రసాద్) ఒక ఫౌండేషన్ ముందుకు వచ్చింది. అది మాకు సహాయం చేయాలనుకొంటుంది. బాగా చదివే పేద విద్యార్థు-లకు సహాయం చేయాలను కొని, ఈ వ్యక్తిత్వ పరీక్ష నిర్వహిస్తుందని చెప్పారు. నేను ఈ [redacted] పరీక్షను రాసాను. దేవుని దయవల్ల ఇందులో నాకు అవకాశము వచ్చింది. తర్వాత నిర్వహించిన ఇంటర్వ్యూలో కూడా స్థానం సంపాదించాను. నేను ఎలా ఇంటర్ చదువుకోవాలనుకొన్న సమయంలో ఈ ఫౌండేషన్ నన్ను ఆదుకొని చేయూతనిచ్చింది.

ఈ ఫౌండేషన్ కు నేను మే 15, 2008. మొదటలో నాకు సిటీ అంటే అంతగా పరిచయం లేదు. రాను రాను అలవాటు పడ్డాను. నాలో చాలా మార్పులకు, అనేక విషయాల సమరానికు ఈ

ఫౌండేషన్ చాలా ఉపయోగపడింది. ఎలా అంటే,

నాకు మొదటిలో నిర్వహించిన ఇంగ్లీష్ క్లాసెస్ వల్ల, నాలో ఇంగ్లీష్‌ను అర్థం చేసుకొనే స్థాయి పెరిగింది. అంతేకాకుండా, మొదటుగా ఇంగ్లీష్ మీడియంలో చేరుతున్న భయం కూడా కొంత తగ్గింది. మొదటి సంవత్సరంలో రాణించక పోయినా, రెండవ సంవత్సరంలో కొంత బాగా చదివాను. తర్వాత నేను మొదట్లో అంటే A.P.R.S లో నాకు నలుగురిలో మెలగే విధానము, మరియు నలుగురితో మాట్లాడే విధానము తెలియదు. కాని ఫౌండేషన్ కు వచ్చిన తర్వాత ఇక్కడ నిర్వహించే Debut వల్ల నేను నలుగురిలో మాట్లాడే విధానము, అందరిలో మెలగే విధానం చాలా అలవడింది. అంతేగాక ఇక్కడకి వచ్చి అనేక మంది, విద్యావేత్తలు, తెలివిపరుల నుండి, చాలా విషయాలు, సమాజంలో మెలిగే విధానాలు, లక్ష్యసాధన ప్రయత్నాలు చాలా వివరించేవారు. వారు చెప్పే విషయాలలో కనీసం 25% విషయాలు అన్న ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాను. ఇక్కడికి వచ్చిన తర్వాత సమాజము, సమాజ విధానము, మనము సమాజమునకు చేయాల్సిన బాధ్యతలు, పనులు ఈ ఫౌండేషన్ వల్లనే నాకు తెలిసాయి.

ఇప్పటికి ఇంకా నేను నేర్చుకోవాల్సిన విషయాలు ఇంకా చాలా ఉన్నాయి. నా Body building కు, నా మానసిక వికాసానికి ఈ ఫౌండేషన్ ఒక తల్లి ఒక తండ్రిగా ఉంది.

నాలోని సోమరితనమును పోగొట్టడంలో ఈ ఫౌండేషన్ చాలా ఉపయోగపడింది. ఎలాగంటే ఉదయం వాకింగ్, యోగా, ఆసనాలు అన్నీ నాకు మొదట్లో చాలా చికాకును తెప్పించాయి కానీ దాని వల్ల కలిగే లాభాలను జగన్ సార్ వల్ల తెలుసుకొన్నాను. నేను A.R.s లో ఉండేటప్పుడు వాటి విలువను తెలుసుకోలేక పోయాను. అవి చేయడం వల్ల ఆ రోజు అంతయూ పూర్తి ఆరోగ్యంలో, ఉండి అన్ని పనులు చేయగలము. దాన్ని నేను రోజు క్రమము తప్పకుండా ఆచరిస్తున్నాను.

అంతేగాక ఆదివారము 'outing' వల్ల బయట విషయాలు, మానసిక ఉల్లాసము, లోకజ్ఞానము కల్గింది. ఎలాగంటే నాకు మొదట్లో పరిసర ప్రాంతాల గూర్చి తెలియదు. తర్వాత నిర్వహించిన outing కార్యక్రమాలు నాకు ఎంతో గాను, సహాయపడ్డాయి. ఎలాగంటే ఒక ప్రాంతము నుండి మరో ప్రాంతానికి వెళ్ళాల్సిన బస్సు వివరాలు, తెలియకపోతే తెలుసుకొనే విధానము నాకు అలవడింది.

ఫౌండేషన్ ద్వారా నిర్వహించే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నాకు నచ్చాయి. నేను NTR ట్రస్ట్‌లో చేసిన సహాయం ఇప్పటికి మరవను. దాన్ని గూర్చి మా బంధువులకు చెప్పేటప్పుడు నాకు చాలా గర్వంగా ఉంది / అనిపించింది. అప్పుడు వారు అడిగే వరకే ఫౌండేషన్ గూర్చి తెలుసుకోవడం, అలాంటి సంస్థలు ఇప్పటికి ఉండడం గర్వకారణమని అనడం చాలా ఆనందాన్ని కల్గించాయి.

మార్కుల విషయంలో చూసుకొంటే నాకు ఫస్ట్ ఇయర్లో 428 మార్కులు వచ్చాయి. అది మా స్థాయికి తక్కువే. తర్వాత సార్ ఇచ్చిన సూచనలు, కండిషన్స్ మరియు ఇచ్చే ప్రోత్సాహం వల్ల నాకు సెంకడియర్లో 441 మార్కులు వచ్చాయి. అంటే నేను ఫౌండేషన్ వల్ల చదువులో అభివృద్ధిని సాధించాను. చదువే ప్రముఖంగా కాక, బయటి విషయాలు కూడా అదే రకంగా ప్రాముఖ్యత ఇస్తున్నారు. అనగా మాలో చదువే కాదు లోకజ్ఞానము తెలిపి ఈ ఫౌండేషన్ స్థాపించిన

గౌరవనీయులైన "శ్రీ చక్రధర సార్"

"శ్రీ జగన్మోహన్ సార్" గార్కి

నా హృదయపూర్వక ధన్యవాదాలు.

మీ విద్యార్థి

యస్. నరేందర్ రెడ్డి